
‘నులి’పేద్దాం



● ఈనెల 10 నుంచి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

అల్బెండజోల్ మాత్రలు వేసుకునే విధానం తెలిపే పోస్టర్

సుల్తానాబాద్: బోదకాలు, నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు పంపిణీ చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది. జిల్లాలో ఈనెల10 నుంచి 13 వరకు కార్యక్రమాలు అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. ఈనెల 17న ఇంటింటికీ తిరిగి ఉచితంగా మాత్రలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. జాతీయ బోదకాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా బోదకాల వ్యాధి, నులిపురుగుల నిర్మూలనకు సామూహికంగా డీఈసీ, అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేపట్టనున్నారు.
జిల్లావ్యాప్తంగా 2,27,251 మందిని గుర్తించారు. జిల్లాలో ఆల్బెండజోల్ మాత్రలు 2,65,893 అందుబాటులో ఉండగా, వారందరికీ మాత్రలు వేసేందుకు 706 బృందాలను ఎంపిక చేసినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఒక్కో బృందంలో ఆశాకార్యకర్త, అంగన్‌వాడీ టీచర్ ఉంటారు.

పంపిణీ తీరు..

- బోదకాలు వ్యాధి దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి రాకుండా డీఈసీ మాత్రలు వేసుకోవాలి. 2 నుంచి ఐదేళ్ల వయస్సు వారికి 100 ఎంజీ ఒక మాత్ర, ఆరు నుంచి 14 ఏళ్ల వయస్సు వారికి 100 ఎంజీ రెండు మాత్రలు, 15 ఏళ్లు పైబడిన వారికి 100 ఎంజీ మూడు మాత్రలు వేయనున్నారు.
- నులిపురుగుల నిర్మూలనకు రెండేళ్లు పైబడిన వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారు. ప్రతీఒక్కరికి 400ఎంజీ మాత్ర పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. మాత్రలు వేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే వెళ్లాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు.

ఏర్పాట్లు చేశాం



జిల్లాలో బోదకాలు, నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అర్హులకు మాత్రలు అందజేస్తారు. అపోహలు లేకుండా భోజనం తిన్న తర్వాతే అర్హులందరూ మాత్రలు వేసుకోవాలి. రెండేళ్ల లోపు పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు, గర్భిణులు వేసుకోవద్దు.
– అన్న ప్రసన్నకుమారి, జిల్లా వైద్యాధికారి

క్లుప్తంగా

పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు

సుల్తానాబాద్: గ్రామాల్లో ఇంటి పన్ను, ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల జాబితా వచ్చిన వారి వివరాలను సరిచూడడంతో పాటు సంక్షేమ పథకాలకు అర్హులైన వారి జాబితా తయారు చేయాలని సూచించారు. వేసవికాలం వస్తున్నందున పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. ఎంపీవో సమ్మిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజయ్యను గురువారం పలువురు నాయకులు కలిసి సన్మానించారు. మీసేవా కేంద్రం మండల అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ కలిశారు. బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రమేశ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సురేశ్ గౌడ్ తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి పనులు, పథకాలపై సమీక్ష



సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఎలిగేడు: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పనులు, ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయభరోసా, నర్సరీల నిర్వహణ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పన్ను వసూళ్లు తదితర అంశాలపై సమీక్షించారు. నర్సరీల్లో షెడ్ నెట్ నిర్వహణ, విత్తనాల మొలకశాతంపై దృష్టిసారించాలని ఆదేశించారు. ఎంపీవో ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కుష్టుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పారామెడికల్ ఆఫీసర్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఇప్పలపల్లె క్రిసెంట్ పాఠశాలలో గురువారం జిల్లా పారామెడికల్ ఆఫీసర్ బి.దేవిసింగ్ విద్యార్థులకు కుష్టుపై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వినీత్ శ్రీనివాస్, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం సరోజన, ఆశాలు మౌనిక, ప్రిన్సిపాల్ సయ్యద్ నజీర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సమావేశం



సూచనలు చేస్తున్న ఎంపీడీవో సురేశ్

ముత్తారం: మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే నివేదికలో తప్పులు లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో సురేశ్ ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు అందేలా చూడాలన్నారు. ఎంపీవో గోవర్ధన్, కార్యదర్శులు ఉన్నారు.

శివాలయంలో ఘనంగా చండీయాగం

ఓదెల: మండలంలోని పొత్కపల్లి శివాలయంలో అర్చకులు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో చండీయాగం పూజలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు చేశారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు ఆళ్ల రాజిరెడ్డి, నిర్వాహకులు పూల్లూరి రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌రహిత పెద్దపల్లిగా తీర్చిదిద్దుదాం



అధికారులు తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్న కవర్లు, గ్లాసులు



మున్సిపల్ ఆఫీసు ఎదుట వ్యాపారుల నిరసన

పెద్దపల్లిరూరల్: పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పెద్దపల్లిగా తీర్చిదిద్ది ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలపాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లోని దుకాణాల్లో గురువారం మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. విక్రయిస్తున్న ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని అమ్ముతున్న వ్యాపారులకు జరిమానా విధించారు. దీంతో వ్యాపారులంతా తమ దుకాణాలు మూసివేసి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారద, సయ్యద్ మస్రత్‌తో కలసి మున్సిపల్ ఆఫీసుకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. తమ వద్ద ఉన్న నిల్వలను అమ్ముకునేందుకు కొంత గడువు ఇవ్వాలని కోరారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు తెప్పించి ఇబ్బందులకు గురికావొద్దని వ్యాపారులకు సూచించారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేయాలి

జూలపల్లి: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి పద్మజ, వైద్యాధికారి సంపత్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెచ్‌ఎంలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలకు జాతీయ నులిపురుగుల దినోత్సవంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 10న ఏడాది వయసు నుంచి 19ఏళ్లలోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలన్నారు. ఎంపీవో అనిల్‌రెడ్డి, సూపర్‌వైజర్ కలీమొద్దీన్, హెచ్‌వీ వసంత, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

10 నుంచి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

ధర్మారం: నులిపురుగుల నివారణ కోసం 19ఏళ్ల లోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని మండల వైద్యాధికారి అనుదీప్ కోరారు. నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎన్‌డీడీ ప్రోగ్రాం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ 10న మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు పేర్కొన్నారు. 19ఏళ్ల లోపు పిల్లలందరూ ఈ మాత్రలు వేసుకునేలా ఆయా గ్రామాల కార్యదర్శులు సహకరించాలని ఆయన కోరారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో రమేశ్, ఎంఈవో ప్రభాకర్ పాల్గొన్నారు.



ధర్మారం: మాట్లాడుతున్న వైద్యాధికారి

ఓదెల: మండల పరిషత్ కార్యాలయంలో నులిపురుగుల నివారణపై డాక్టర్లు శంజనేష్, షాబోద్దీన్ ఆధ్వర్యంలో గురువారం సదస్సు జరిగింది. ఈనెల 10న 19ఏళ్ల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని డాక్టర్లు సూచించారు. ఎంపీడీవో జి.తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శిగా సాగర్

యైటింక్లయిన్‌కాలనీ: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా యైటింక్లయిన్ కాలనీకి చెందిన కండె సాగర్‌ను నియమిస్తున్నట్లు కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు స్రవంతి పేర్కొన్నారు. గురువారం సాగర్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు చంటి మాట్లాడుతూ ప్రతీఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని సూచించారు.

● తహసీల్దార్‌కు సన్మానం

సుల్తానాబాద్: సుల్తానాబాద్ తహసీల్దార్ రాంచందర్‌రావును ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీవో సమ్మిరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. మాజీ సర్పంచ్ ఎరుకొండ రమేశ్‌గౌడ్, తిరుపతిగౌడ్, రాజమౌళి, మాజీ ఎంపీటీసీ ఫకీర్‌యాదవ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శంకర్ ఉన్నారు.

● ఎంపీటీసీ స్థానాల జాబితా ప్రదర్శన

కమాన్‌పూర్: మండలంలోని ఎంపీటీసీ స్థానాల జాబితాను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అధికారులు ప్రదర్శించారు. మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీల పరిధిలో ఏడు ఎంపీటీసీల స్థానాలు ఉన్నాయి. గుండారం ఎంపీటీసీ స్థానంలో గుండారం, పేరపల్లి, గొల్లపల్లె, కమాన్‌పూర్‌లో–ఎంపీటీసీ1, 2, జూలపల్లిలో ఎంపీటీసీ 1, 2, రొంపికుంట, పేంచికల్‌పేట ఎంపీటీసీ స్థానాలున్నాయి.

● సోషల్ మీడియాను దుర్వినియోగం చేయొద్దు

ధర్మారం: విద్యార్థులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయొద్దని, సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యురాలు నిర్మల, కోఆర్డినేటర్ ఉమాదేవి సూచించారు. మండలంలోని నందిమేడారం బాలికల గురుకులం విద్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లల హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే 1098 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. విద్యాలయం ప్రిన్సిపాల్ యుగేంద్ర లక్ష్మి పాల్గొన్నారు.

● బీసీ సామాజికవర్గ రిజర్వేషన్‌పై హర్షణీయం

మంథని: కులగణన బిల్లులో భాగంగా బీసీ సామాజిక వర్గానికి 42శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమని బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ అన్నారు. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం తర్వాత మాదిగ, ఉపకులాల వర్గీకరణకు మంత్రి మండలి ఆమోదించడం, బీసీలకు రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయమన్నారు. బీసీ, మాదిగ ఉపకులాలకు అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

● ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు

జూలపల్లి: వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో పద్మజ తెలిపారు. మండలంలోని వడ్కాపూర్, బాలరాజుపల్లె గ్రామాల్లో ఎంపీవో అనిల్‌రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ శివప్రసాద్‌తో కలిసి గురువారం మంచినీటి బావులు, బోర్లు, నీటి సరఫరా పైపులైన్లను పరిశీలించారు. అనంతరం జూలపల్లిలో క్యాటిల్ షెడ్ నిర్మాణానికి ముగ్గు పోశారు. నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. ఎంపీవో సదానందం, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్, కార్యదర్శులు ఉన్నారు.

● పైపులైన్ లీకేజీలు కాకుండా చూసుకోవాలి

ఎలిగేడు: మండలంలోని రాములపల్లి, ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామాల్లో గురువారం తాగునీటి సమస్యలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. గేట్‌వాల్ సమస్యలు, పైపులైన్ లీకేజీలు ఉండకుండా చూడాలని ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో ఆరిఫ్ ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రక్షిత మంచినీటి బావి, వాటర్ ట్యాంకులు, బోర్‌వెల్‌ను పరిశీలించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ, కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

● కావటి సతీశ్‌కు డాక్టరేట్

మంథని: మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన కావటి సతీశ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. తెలుగు శాఖలో ఆచార్య కిషన్‌రావు పర్యవేక్షణలో ఒగ్గు మందెచ్చు కళారూపాల సాహిత్యం సమ పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు.

మాతంగి కాలనీని తరలించాలి



గడ్డం వంశీకృష్ణ, ఎంపీ, పెద్దపల్లి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ మాతంగికాలనీ కొన్నేళ్లుగా కాలుష్య కోరల్లో చిక్కుకొని కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ప్రతీ ఇంట్లో ఒకరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో స్థానికుల ఫిర్యాదుతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం కేంద్ర విద్యుత్, గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతిపత్రం అందించారు. రామగుండం ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ కాలుష్యంతో ప్రభావిత ప్రాంతాల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. త్వరలో ప్రారంభించనున్న ఎన్టీపీసీ నూతన పవర్ ప్లాంట్‌తో కాలుష్యం మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాలుష్యంపై సర్వే నిర్వహించి ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆరోగ్య భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. మాతంగికాలనీ కాలుష్యం సమస్యపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ పేర్కొన్నారు.

ప్రజా కళాకారుడు జాకబ్ వర్ధంతి



నివాళి అర్పిస్తున్న నాయకులు

గోదావరిఖని: ప్రజా కళాకారుడు కామ్రేడ్ జాకబ్ నాలుగో వర్ధంతిని గురువారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు కన్నం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కవ్వంపల్లి స్వామి, కె.కనకరాజు, గౌతం గోవర్ధన్, మోహన్, వేల్పుల నారాయణ, మైస రాజేశ్, దయా నర్సింగ్, జనగామ రాజనర్సు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరిహారం చెల్లింపునకు అంగీకారం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ పంపుహౌస్‌లో విధులు నిర్వహించే మెగా కంపెనీకి చెందిన కాంట్రాక్టు కార్మికుడు గుండ బోయిన సంపత్ బుధవారం ప్రమాదవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, ఉరిమెట్ల రాజలింగం, పూదరి సత్తయ్య గౌడ్, సీఐటీయూ భిక్షపతి, ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి మెగా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. మృతుడి కుటుంబానికి పరిహారం చెల్లింపులపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఇరుపక్షాలు జరిపిన చర్చల్లో మృతుడి కుటుంబానికి రూ.13లక్షల పరిహారం చెల్లింపునకు అంగీకారం కుదిరింది.

సాయిబాబా బ్రహ్మోత్సవం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం సాయిబాబా బ్రహ్మోత్సవం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ మీనిష్ నారాయణ టాండన్, పేరం రమేశ్, జి.సురేశ్, ఆంజనేయులు, ఏబీసీ రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

పెగడపల్లిలో వాలీబాల్ పోటీలు



క్రీడాకారులతో మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో నూనేటి ఐలమ్మ స్మారకార్థం ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల క్రీడాపోటీలను ఆమె కుమారులు మధునయ్య, కుమార్, రమేశ్ నేతృత్వంలో గురువారం నిర్వహించారు. ఈ పోటీలను మాజీ ఎంపీపీ వంగళ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్ ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేశ్, మాజీ ఎంపీటీసీ సుముకం నిర్మల మల్లారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రెండు మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: పట్టణంలోని కమాన్ బస్టాప్ వద్ద డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు నీరు నిల్వ ఉంటోంది. బస్సుల కోసం నిరీక్షించే ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు ఈ కాలువ నుంచి వెలువడే దుర్వాసన భరించలేకపోతున్నామని వాపోతున్నారు. రోగాల బారిన పడుతున్నామని పలుమార్లు మున్సిపల్ సిబ్బంది, అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఆర్జీ–2లో సింగరేణి క్వార్టర్ల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియా సీఈఆర్ క్లబ్‌లో గురువారం నాన్ అప్డేడ్ సింగరేణి క్వార్టర్స్ కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో 310 క్వార్టర్లకుగాను 30 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 10మంది ఉద్యోగులు హాజరయ్యారు. సీనియారిటీ ప్రకారం 10మందికి క్వార్టర్లు కేటాయించినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్యాంసన్, డీజీఎం పర్సనల్ ఎస్.అనిల్‌కుమార్, సివిల్ ఈఈ రాజు, డీవైపీఎం వంశీధర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జేవీ చలపతిరావు డిమాండ్ చేశారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇళ్లు లేని పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు రైతు రుణమాఫీ రూ.2లక్షల వరకు చేయడంలో విఫలమయ్యారన్నారు. కల్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం తుంగలో తొక్కారని, పెన్షన్లు పెంచాలనే కనీసం ఆలోచనలో కూడా ప్రభుత్వం లేదని ఆయన ధ్వజమెత్తారు. ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు టి.శ్రీనివాస్, ఐ.కృష్ణ, ఎం.శ్రీనివాస్, ఇ.నరేశ్, వెంకన్న, రామకృష్ణ, రాజేందర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

రామగుండం: పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం అంతర్గాం మండల ఇన్‌చార్జి ఎంపీడీవో బైరి వేణుమాధవ్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెం.51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరారు. కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్, మండల కన్వీనర్ అడారి నర్సింగరావు, తూడూరి శ్రీనివాస్‌గౌడ్, పెంద్రు మల్లారెడ్డి, మామిడాల రాయబోసు, శంకర్, గొర్రె రాజ్‌కుమార్, భీమయ్య, దుర్గం శంకర్ ఉన్నారు.

రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

జ్యోతినగర్: రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న/చింతపండు నవీన్‌కుమార్‌కు తగదని ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.రమణారెడ్డి అన్నారు. రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని గురువారం ఎన్టీపీసీ రామగుండం సర్కిల్ కార్యాలయంలో సీఐ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యక్షుడు ముదిగంటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరండ్ల జనార్దన్‌రెడ్డి, జన్నంపల్లి కృష్ణారెడ్డి, గుడిపాటి తిరుపతిరెడ్డి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డి, కూర మహేశ్వర్‌రెడ్డి, దొండపాటి మహేందర్‌రెడ్డి, గాదె తిరుపతిరెడ్డి, మందాటి మహేందర్‌రెడ్డి, గట్ల రాంరెడ్డి, రమణారెడ్డి, కొండాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ సమస్య పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఆకుల రాంకిషన్

జ్యోతినగర్: ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ సమస్యను యాజమాన్యం పరిష్కరించాలని ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల రాంకిషన్ కోరారు. ఎన్టీపీసీ పీటీఎస్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ మెడికల్ స్కీంలో ఓపీడీ ఖర్చులు 2007 బేసిక్‌పై ఇస్తున్నారని, దాన్ని 2017 బేసిక్‌పై ఇవ్వాలన్నారు. ఎన్టీపీసీ సంస్థ పెన్షన్ స్కీమ్ అమలు చేసి రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని జ్యోతి ఫంక్షన్ హాలులో విశ్రాంత ఉద్యోగుల కుటుంబసభ్యుల ఆత్మీయ సమ్మేళనం జరగనుందని, అందరు సకాలంలో హాజరుకావాలన్నారు. సమావేశంలో సట్టు ముత్యాలు, దుర్గం నర్సయ్య, సురేందర్, మంగళంపల్లి రాంనారాయణ, పోచన్న, కొలిపాక మల్లయ్య, అంబటి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సాక్షి